


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్: 0891-2844000

September 24 - 30, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 85 | పేజీలు : 8


## ఏయూ విజనరీ ప్రాజెక్టులకు..

# జాతీయ గుర్తింపు




**వర్సిటీకి లభించిన ప్రతిష్టాత్మక మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డు**

**ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంటర్ప్యూనర్‌షిప్‌లో అభివృద్ధికి దక్కిన గౌరవం**

**మీడియాకు వివరాలు వెల్లడించిన వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి**

**రూ.4.5 కోట్లతో ఐటీఎఫ్ లాబొరేటరీ ఏర్పాటుకు అనుమతులు**

**ఏయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు వారంలో నోటిఫికేషన్**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం విజనరీ ప్రాజెక్టులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. గత నాలుగేళ్లుగా వర్సిటీ భవిష్యత్ విజన్‌తో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వర్సిటీ మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డ్ వర్సిటీకి లభించినట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. ఇటీవల ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు. ఇటీవల ముంబాయిలో జరిగిన కార్యక్రమం లో టీంలీస్ ఎడ్యుటెక్, డిజివర్సిటీ సంస్థలు సంయుక్తంగా ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్యూనర్‌షిప్ సదుపాయాల ద్వారా రానున్న ఐదేళ్ల కాలంలో యువతకు అద్భుత అవకాశాలు సృష్టించనున్న వర్సిటీలు అంశంపై దేశవ్యాప్తంగా అధ్యాయనం నిర్వహించాయి. ఈ అధ్యాయనంలో ఏయూ గత నాలుగేళ్లుగా ఈ దిశగా చేస్తున్న కృషి కొనియాడుతూ అభివృద్ధి సాధించే అవకాశం ఉన్న అనేక అంశాలను పరిశీలించి ఏయూకు మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డును అందించాయి. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ముంబాయి వెళ్లి స్వయంగా ఈ అవార్డులను అందుకున్నారు.

### ఇండస్ట్రీ 4.0 టెక్నాలజీ ఐటీఎఫ్ లాబొరేటరీ

భారత భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రూ. 4.5 కోట్ల వ్యయంతో ఇండస్ట్రీ టెక్నాలజీ ప్రోటో టైప్ లాబొరేటరీని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు ఇటువంటి లాబరేటరీ కేవలం పూనేలో మాత్రమే ఉందని, రానున్న నెల రోజుల కాలంలో ఏయూలో ఇది పూర్తిస్థాయిలో ఏర్పాటు

**తరువాయి 2 లో**

## జాతీయ స్థాయిలో మెరిసిన

# ఏయూ సంగీత సరస్వతి



ఆమె గళం
ఓ సుమధుర కావ్యం
ఆమె గాత్రం
ఓ అమృత వాహిణి
పేరుకు తగ్గట్టే ఆమె
ఓ సంగీత
ప్రవాహిణి

వివరాలు 8లో

# రేడియేషన్ టెక్నాలజీలో ఆవిష్కరణలపై దృష్టిసారించండి

**ఆరిర్ట్- 2023 జాతీయ సదస్సులో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**

**రేడియా ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ టెక్నాలజీపై విస్తృత చర్చ**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** యువ పరిశోధకులు రేడియేషన్ టెక్నాలజీ నూతన ఆవిష్కరణలు దిశగా దృష్టిసారించాలని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. బీచ్ రోడ్డులోని ఏయూ సాగరిక కన్వెన్షన్లో ' రీసెంట్ ట్రెండ్స్ ఆన్ అప్లికేషన్స్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ టెక్నాలజీస్' అంశంపై ఏయూ న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగం, నేషనల్ అసోసియేషన్ ఫర్ అప్లికేషన్ ఆఫ్ రేడియో ఐసోటోప్స్ అండ్ రేడియేషన్ ఇన్ ఇండస్ట్రీ (నారీ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఏయూలో జరుగుతున్న ప్రగతిని ఆయన వివరించారు. రేడియేషన్ టెక్నాలజీ ద్వారా అద్భుతమైన సాంకేతిక

**తరువాయి 2 లో**

## ఆలోచనలు, ఆవిష్కరణలు మీవీ..

# ప్రోత్సాహం మాది

**నూతన విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ప్రసంగం**

**పలు భవిష్యత్ అంశాలపై విద్యార్థులకు వీసీ దిశానిర్దేశం**

**ఉద్యోగ లక్ష్యాన్ని వీడి.. ఆసక్తి ఉన్న అంశంలో నెంబర్ వన్‌గా ఎదగాలని సూచన**

**ప్రతి విద్యార్థికి వర్సిటీ మెంటర్‌గా, గైడ్‌గా, సపోర్టర్‌గా నిలుస్తుందని భరోసా**

**వీసీ ప్రసంగంతో ఆనంద పరవశితులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు**



వివరాలు 3,4లో

# ఏయూ విజనరీ ప్రాజెక్టులకు.. జాతీయ గుర్తింపు




మొదటి పేజీ తరువాయి

అవుతుందని వీసీ తెలిపారు. పాఠశాల స్థాయి విద్యార్థుల నుంచి పరిశోధకుల వరకు దీనిని వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండస్ట్రీ 4.0ని ఒక సబ్జెక్టుగా బోధించడం జరుగుతోందన్నారు. దీనిని గుర్తించి భారత భారీ పరిశ్రమల శాఖ ముందుకు వచ్చి నూతన ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు.

## ప్రవేశాల్లో ప్రథమస్థానం

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీజీ ప్రవేశాలల్లో ప్రథమస్థానంలో నిలిచినట్లు వీసీ వెల్లడించారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పీజీ కోర్సుల ప్రవేశాలను పరిశీలిస్తే ఏయూ ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. దీనికి ప్రధాన కారణం మెరుగైన బోధన, ఉపాధి అవకాశాల కల్పన చేయడం కారణమన్నారు. ఆర్ట్స్, సైన్స్ కోర్సుల విద్యార్థులకు సైతం ఉద్యోగాలు కల్పన చేయడం జరిగిందన్నారు.

## ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో దాదాపు మూడు దశాబ్దాల తరువాత పూర్తిస్థాయిలో బోధన ఉద్యోగాల భర్తీ జరుగుతోందన్నారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా 528 పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో ప్రతిభను ప్రోత్సహిస్తూ పారదర్శకంగా నియామక ప్రక్రియను పూర్తిచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన రెడ్డి,గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఉన్నత విద్య, విశ్వవిద్యాలయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తిచేయించి ఆచార్యుల ఖాళీల భర్తీకి మార్గం సుగమం చేశారన్నారు.

## డిసెంబర్‌లో స్నాతకోత్సవం

సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ఇటీవల సంయుక్త స్నాతకోత్సవాన్ని పూర్తిస్థాయి సమర్థవంతంగా నిర్వహించినట్లు వీసీ వెల్లడించారు. డిసెంబర్‌లో పెండింగ్‌లో ఉన్న మిగిలిన రెండు స్నాతకోత్సవాల నిర్వహించనున్నట్లు వీసీ వెల్లడించారు. ఈ మేరకు గవర్నర్ నుంచి అనుమతి తీసుకున్నట్లు తెలిపారు.




ఇకపై ప్రతీ సంవత్సరం జూలై మాసంలో నిర్ణీత తేదీలో స్నాతకోత్సవం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. స్నాతకోత్సవాన్ని తొలిసారిగా పూర్తిస్తాయిలో ప్రత్యక్ష ప్రసారం చేశామని, దీనికి మంచి స్పందన లభించిందన్నారు. కేవలం రెండు వారాల సమయంలోనే స్నాతకోత్సవాన్ని అధునాతన సాంకేతికత సహాయంతో పూర్తిస్థాయిలో సమర్ధవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. స్నాతకోత్సవం విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాసరావు, జి.శశిభూషణరావు, వై.రాజేంద్ర ప్రసాద్, వి.విజయ లక్ష్మి, టి.శోభశ్రీ, ఎస్.కె భట్టి, కె.విశ్వేస్వరరావు, ఏ.నరసింహారావు, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు, మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ డీన్‌లు, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# రేడియేషన్ టెక్నాలజీలో ఆవిష్కరణలపై దృష్టిసారించండి







మొదటి పేజీ తరువాయి

ప్రగతి సాకారం అవుతుందన్నారు. ఈ దిశగా యువత వరిశోధకులు ఆవిష్కరణలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ – 2020లో భాగంగా అన్ని అంశాల్లోను విద్యావ్యవస్థలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపిన వీన్ ప్రసాదరెడ్డి దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే వర్సిటీలో పార్మశీ, బయోకెమిస్ట్రీ, మైక్రోబయోలజీ, సైకాలజీ వంటి అనుబంధ కోర్సులను ఏయూని అందిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మెడికల్ కోర్సులను కూడా వర్సిటీలో అందుబాటులోకి తేవాలని భావిస్తున్నట్లు వీసీ వెల్లడించారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ సిలికాన్ వ్యాలీ మాదిరిగా ఇన్నోవేషన్స్, ఆవిష్కరణల దిశగా యువతను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆవిష్కరణల రంగంలో ఫ్లాష్ టెక్నాలజీని పరిశోధకులు అందిపుచ్చు కోవాలన్నారు. రేడియో ఐసోటోప్స్, రేడియోషన్ టెక్నాలజీ ప్రాధాన్యత పెరుగుతుందన్న ఆయన అందుకు అనుగుణంగా యువ పరిశోధకుల అవిష్కరణలు ఉండాలన్నారు.

ఈ సదస్సు ముఖ్యఅతిథిగా డాక్టర్ అబ్రహం వర్గీస్ మాట్లాడుతూ రేడియేషన్ టెక్నాలజీలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకొని ఆవిష్కరణలు, నూతన పోకడలు దిశగా యువ శాస్త్రవేత్తలు కృషిచేయాలన్నారు. సర్ సీవీ రామన్, ఆచార్య సీఆర్ రావులు ఈ రంగంలో చేసిన పరిశోధనలను వివరించారు. వారి స్ఫూర్తితో యువత మరిన్ని ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలకు విస్తృత అవకాశాలు ఉన్న రేడియో ఐసోటోప్స్, రేడియేషన్ టెక్నాలజీపై ఏయూ వేదికగా సదస్సు నిర్వహించడం పట్ల నారీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏయూ వీసీతో కలిసి అతిథులకు జ్ఞాపికలు ప్రధానం చేయడంతో పాటు సదస్సు వివరాలతో కూడిన సంచికను ఆవిష్కరించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం వేదిక ఆవరణంలో ఏర్పాటు చేసిన రేడియేటషన్ టెక్నాలజీ వరికరాలు కూడిన ప్రదర్శనను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అతిథులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రిట్ చీఫ్ ఎగ్జిక్యుటివ్ ప్రదీప్ ముఖర్జీ, నారీ ప్రధాన కార్యదర్శి పీజే ఛాండీ, నదస్సు ఛైర్మన్ ఆచార్య ఏ. దుర్గాప్రసాదరావు, న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య వీవీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com


## అప్పట్లో అమ్మానాన్న.. ఇప్పుడు నేను...!


చార్వి, విద్యార్థిని


ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరకముందు ఏ విద్యాసంస్థలో ఇంజనీరింగ్ చేయాలి అనే డైలమా ఉండేది. అమ్మానాన్న ఇద్దరూ కూడా ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులు అయ్యామని చెప్పారు. వర్సిటీలో వారి విద్యాభ్యాసం ఎలా కొనసాగింది అనేది వివరించారు. ఆ మాటలు విన్న నాకు ఏయూ చదవాలనే ఆసక్తి పెరిగింది. దీంతో ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ గ్రూప్ లో చేరాను. విభాగాధిపతి ప్రజ్ఞ నా సందేహాలను పరిష్కరించారు. మా తల్లిదండ్రులు విద్యాభ్యాసం చేసిన వర్సిటీలో నేను చేరడం చాలా ఆనందంగా ఉంది.

## అన్నయ ప్రోత్సాహంతో ..


లక్ష్మి, విద్యార్థిని

నేను ఈరోజు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో చేరడానికి మా అన్నయ్య ప్రోత్సాహం ఎంతగానో ఉంది. నేను మెకానికల్ ఇంజనీరింగ్ లో చేరాను. నేను ఇటువంటి కోర్ కోర్సులో చేరడానికి కొంచెం కూడా సంకోచించలేదు. మహిళలు ఐటీ కోర్సులోనే కాక కోర్ కోర్సులు కూడా వారి ప్రతిభను కనభరుస్తారని నా నమ్మకం. మెకానికల్ రంగంలో ప్రవేశం చాలా ఆనందంగా ఉంది.. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐటీ, ఎన్ఐటి, ట్రిబుల్ ఐటీలకు, దీటుగా బోధన ఉంటుందని అన్న ప్రోత్సహించాడు.

## ఉపాధ్యాయుల సూచనతో..


భావన, విద్యార్థిని

చిన్నప్పటి నుంచి సాఫ్ట్వేర్ ఇంజనీర్ అవ్వాలన్న లక్ష్యంతో నేను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సు చేద్దామనుకున్నాను. దాంతో మంచి విశ్వవిద్యాలయం కోసం శోధిస్తుంచగా మా ఉపాధ్యాయులు ఆంధ్ర విశ్వవిద్యాలయంను సూచించారు. నాకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో సీటు రావడం ఎంతో సంతోషంగా ఉంది. ఇక్కడ ఆచార్యులు విద్య తో పాటు, నైపుణ్యాలను కూడా నేర్పించడం వల్ల నా లక్ష్యాన్ని చేరుకుంటానని భావిస్తున్నాను.

# ఆలోచనలు, ఆవిష్కరణలు మీవీ.. ప్రోత్సాహం మాది



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** విద్యార్థులు వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణల దిశగా ముందుగు సాగాలని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. ఈ దిశగా శ్రమించే విద్యార్థులను ప్రోత్సహించేందుకు వర్సిటీ యంత్రాంగం అన్ని వేళల సిద్దంగా ఉంటుందన్నారు. ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల ప్రారంభ సమావేశాన్ని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. ఏయూ ఇంజినీరంగ్ కళాశాల (ఏ), మహిళ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి వీసీ జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఉద్యోగం సాధించాలనే చిన్న లక్ష్యంతో కాకుండా సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణల దిశగా విద్యార్థులు అద్భుతాలు సృష్టించాలన్నారు. ప్రతి విద్యార్థికి వర్సిటీ యంత్రాంగం మెంటర్‌గా, గైడ్‌గా, సపోర్టర్‌గా నిలుస్తుందన్నారు. నాలుగేళ్ల ఏయూ విద్యాభ్యాసంలో ఏదో ఒకటి సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. ఏయూలోని కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకీ కోర్సులకు దీటుగా గత ఏడాది కోర్ కోర్సుల విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నారన్నారు. మెకానికల్, మెరైన్, ఇనుస్ట్రమెంటేషన్, సివిల్, కెమికల్, ఆర్కిటెక్చర్ వంటి కోర్సుల్లో మూడు నుంచి నాలుగేసి ఉద్యోగాలు పొందారు. ఒక్క జిందాల్ స్టీల్ కంపనీలోనే 27 మంది ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పారిశ్రామికంగా ఉన్న అవకాశాలను వినియోగించుకునేందుకు విద్యార్థులు సన్నద్దంగా ఉండాలి. నేటి సమాజంలో సాంకేతిక స్థానం భారీగా విస్తరిస్తోంది. ఇప్పటికే ఇండియా మూన్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేయగా 2030 నాటికి మార్స్‌పైకి అడుగుపెట్టే దిశగా అడుగులు వేస్తోంది. ఇలాంటి విజ్ఞానం కలిగిన సమాజంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు సరికొత్త ఆలోచనలతో ముందడుగు వేయాలన్నారు. ఫంక్షనల్ స్కిల్‌ను అందిపుచ్చుకోవాలి. మిషన్స్ కంటే వేగంగా పనిచేయగల విజ్ఞానాన్ని సొంతం చేసుకోవాలన్నారు. ట్రెండ్ ఆఫ్ ఇండస్ట్రీకి అనుగుణంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, రోబొటిక్ అంశాల్లో నైపుణ్యం గల వారికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఇండస్ట్రీ 4.0 టెక్నాలజీ పేరిటి ఈ ఏడాది నుంచి సరికొత్త సబ్జెక్టును వర్సిటీ విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఏయూలో 2 ఏళ్లగా సేవలందిస్తున్న ఆ-హబ్‌లో ప్రస్తుతం 124 కంపనీలు ఫంక్షనింగ్‌లో ఉన్నాయన్నారు. వినూత్న ఆలోచనలు ఉన్న విద్యార్థులు ఇక్కడ స్టార్టప్‌లు ఏర్పాటు చేయడం ద్వారా వారి ఆవిష్కరణలకు కార్యరూపం ఇవ్వచ్చున్నారు. ఏర్పాటు చేసిన ఏడాదిలోనే ఏయూ ఆ హాబ్ జాతీయ స్థాయిలో 13 ర్యాంకు సాధించిందన్నారు. విద్యార్థులను అంతర్జాతీయంగా నిలపాలనే లక్ష్యంతో ప్రపంచ టాప్ 100 యూనివర్సిటీలతో ఏయూ భారీగా ఎంఓయూలు చేసుకుంటుందన్నారు. 2+2 విధానంలో ఆయా విశ్వవిద్యాలయాల్లో ఏయూ విద్యార్థులు విద్యనభ్యసించేందుకు వీలవుతుందన్నారు.



## ఆహ్లాదకరమైన వాతావరణం


సత్యజయదీప్, విద్యార్థి

ఎంతో కష్టపడి EAPCETలో మంచి ర్యాంకు సాధించాను. నా ర్యాంకుకు తగ్గట్లు మంచి యూనివర్సిటీ గురించి వెతుకుతుండగా ప్రభుత్వ విశ్వవిద్యాలయం అయిన ఆంధ్ర యూనివర్సిటీలో అత్యధిక నాణ్యమైన విద్య, నైపుణ్యాలతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్లను కల్పిస్తున్నారని తెలుసుకున్నాను. ఏయూ లో సీటు రావడం ఎంతో సంతోషం కలిగించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతా పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడం వల్ల చదువుకొవడానికి మంచి తోడ్పడు లభిస్తుందని భావిస్తున్నాను.

## వీసీ సార్ మాటలు స్ఫూర్తినిచ్చాయి


అమిత్ సేన్, విద్యార్థి

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని సహచరులతో సన్నిహితంగా ఉంటూ వారు మాట్లాడే చక్కనైన భాషను, అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. ఏయూలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాల ఎంతగానో నచ్చింది. ఇంజనీరింగ్ కళాశాలలో సి ఎస్ ఈ కోర్స్ తీసుకోవడం భవిష్యత్‌లో సహాయకరంగా ఉంటుందని అనుకుంటున్నాను. ప్రారంభ సమావేశం సందర్భంగా వీసీ సార్ చేసిన ప్రసంగం స్ఫూర్తినింపింది. ఉద్యోగ లక్ష్యం కాకుండా కొత్త ఆలోచనలు చేయాలని చెప్పిన మాటలు నాకు ఎంతగానో ప్రభావితం చేసింది.

## ఆచార్య వృత్తిలో చేరాలన్నది నా లక్ష్యం


వింధ్య వర్షిత, విద్యార్థిని

బాల్యం నుంచే ఉపాధ్యాయ వృత్తి మీద మక్కువతో ఉపాధ్యాయురాలిగా నిలవాలని లక్ష్యం పెట్టుకున్నాను. రసాయన శాస్త్రం మీద ఆసక్తి వల్ల కెమికల్ ఇంజనీరింగ్ లో ఆచార్యగా వృత్తిలో ఉద్యోగం సాదించాలని భావిస్తున్నాను. ఇందుకు అనుగుణంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజనీరింగ్‌లో సీట్ రావడం ఎంతో సంతోషం కలిగించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యులు విద్యార్థులకు అత్యధిక సౌకర్యాలను కల్పించడమే కాక వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నారని తెలుసుకున్నాను. ఇంతటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం గురించి వర్ణించడం వర్ణనాతీతం.





# బాధ్యతను పెంచే... ప్రోత్సాహం

వర్సిటీ విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించేందుకు మీ అండ్ మై ప్లాంట్ పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వీసీ ప్రసాదరెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి వారి కోర్సు పూర్తయ్యే వరకు దాన్ని పరిరక్షించాల్సి వుంటుంది. నాలుగేళ్ల కాలంలో దాని సంరక్షణ బాధ్యత పూర్తిగా ఆ విద్యార్థిదేనన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహనతో పాటు ప్రయోగాత్మకంగా నిజం చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ బాధ్యతను ప్రతి విద్యార్థి సమర్థవంతంగా నిర్వర్తించాల్సివుంటుందన్నారు. ఇలా నిర్వర్తించిన విద్యార్థి వారి వారి సెమిస్టర్లలో ప్రత్యేకంగా మార్కులు కూడా కేటాయించనున్నట్లు వీసీ వెల్లడించారు. దీంతో పాటు వర్సిటీలో సైక్లింగ్ ద్వారా వర్సిటీలో కార్యకలాపాలు నిర్వహించే వారికి సైతం ఇలాంటి ప్రోత్సాహాన్ని అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో పర్యావరణంపై బాధ్యత పెంచేందుకు, పర్యావరణ పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లుకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వీసీ సూచించారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యక్ష పాత్ర ఉండాలని నిర్దేశించారు. అనంతరం పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు ఏయూ చేరడంపై వారి వారి అభిప్రాయాలను, పిల్లల అనుభూతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శశిభూషన్‌రావు, మహిళ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య భట్టి, లా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య విజయలక్ష్మీలతో పాటు పలువురు ఇంజినీరింగ్ కళాశాల విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.






## అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి


మౌనిక, విద్యార్థిని

ప్రభుత్వ విద్యుత్ రంగంలో ఉద్యోగం సంపాదించాలన్న లక్ష్యంతో భవిష్యత్ వైపు అడుగులు వేస్తున్నాను. నాకు ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు రావడం ఎంతో సంతోషం కలిగించింది. ఇక్కడ ఆత్యాధునిక ల్యాబ్స్, లైబ్రరీ వంటి ఎన్నో సౌకర్యాలు విద్యార్థులకు అందిస్తున్నారు. మహిళలకు అంటూ ప్రత్యేకంగా ఉన్న కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం అగ్రస్థానంలో ఉండడం ఆనందం కలిగించింది. ఈ విశ్వవిద్యాలయంలో చదవడం ద్వారా నా కలను నెరవేర్చుకోవాలని భావిస్తున్నారు.

## మంచి అవకాశంగా భావిస్తున్నాను


పావని, విద్యార్థిని

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యాభాసానికి మంచి సదుపాయాలు, సౌకర్యంగా ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్స్ తీసుకోవడం వలన భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని తెలుసుకున్నాను. భవిష్యత్తులో గేమ్ డిజైనర్ గా, ప్రోగ్రామర్ గా కూడా రాణించాలని భావిస్తున్నాను. ఇందుకు అనుగుణంగా వర్సిటీలో లక్ష్య సాధన దిశగా బాటలు వేసుకుంటాను. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆహ్లాదకర వాతావరణం నాకు ఎంతగానో నచ్చాయి. ఆచార్యులు, సహచరుల స్నేహపూర్వక వాతావరణం కూడా నా ఉన్నత భవిష్యత్‌కు దారులు వేస్తుందని భావిస్తున్నాను.

## అనుభవం, నైపుణ్యం కలిగిన అధ్యాపకులు..


సురేష్, విద్యార్థి తండ్రి

మా అబ్బాయిని ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్‌ఈ గ్రూప్ లో చేర్పించాను. మన రాష్ట్రంలోనే అత్యంత అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ఘనత ఏయూ ఇంజనీరింగ్ కళాశాల సొంతం. ఇక్కడి ఉపాధ్యాయులు విద్యార్థులందరినీ వాళ్ల పిల్లలు వలె ఆదరిస్తారు. ఎటువంటి సమస్యలున్న వెంటనే పరిష్కారం చూపుతారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రతి విద్యార్థికి కలల సహకారం చేయడానికి తోడ్పడుతుందని భావిస్తున్నాను

## ప్రోత్సాహంపై నమ్మకం పెరిగింది


శ్రీలక్ష్మి, విద్యార్థిని తల్లి

విద్యార్థికి ఉండవలసిన లక్షణాలలో ప్రధానంగా ఉండవలసినవి కృషి, పట్టుదల. నా కూతురు కూడా ఈ సిద్ధాంతాన్ని నమ్ముతుంది. తాను ఏయూ ఇంజనీరింగ్ సీటు దక్కించుకోవడానికి ఎంతగానో కృషి చేసింది. తాను విద్య అనంతరం తన కలలను సాకారం చేసుకుంటుందని నమ్మకం ఉంది. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో చేరడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తుంది. వీసీ సార్ ప్రసంగంతో వర్సిటీ ప్రోత్సాహంపై నమ్మకం పెరిగింది.

## నా కూతురు ఉన్నతంగా ఎదుగుతుందని..


మూర్తి, విద్యార్థిని తండ్రి

నా కూతురు నా చిరకాల వాంఛ నెరవేర్చింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సిఎస్‌ఈ గ్రూప్ లో నా కూతురిని చేర్పించాను. మేము ఒడిస్సా రాష్ట్రంలో జీవన ఉపాధిని కొనసాగిస్తున్నాము. నా కూతురుకి భువనేశ్వర్‌లో ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వచ్చింది, తర్వాత ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో సీటు రావడం జరిగింది. దీంతో అక్కడ సీటు విరమించుకుని ఇక్కడ చేరడం జరిగింది. ఇక్కడ చేరడంతో నా కూతురు నా కోరిక నెరవేరుస్తుందని, జీవితంలో ఉన్నతంగా ఎదుగుతుందని భావిస్తున్నాను.

## పూర్వవిద్యార్థిగా గర్విస్తున్నాను


కుసుమ, విద్యార్థిని తల్లి

సువిశాలమైన విశ్వవిద్యాలయం లో ఆహ్లాదకరమైన వాతావరణం ఎన్నో అనుభూతులు, అనుభవలతో నా ప్రయాణం జరిగింది. అధ్యాపకుల ఆచరణాత్మక విద్యావిధానం తో పాటు, వారి అనుభవాన్ని, జీవిత సత్యాలను వర్సిటీ నుంచి గ్రహించాను. ఇప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నా కుమార్తె హర్షితను చేర్పించడం చాలా గర్వంగా భావిస్తున్నాను. తనకు మంచి భవిష్యత్ ఉంటుందని భావిస్తున్నాను.

## నా కల...నా కూతురు నెరవేర్చింది..


మధుసూదనరావు

ఆంధ్ర యూనివర్సిటీలో చదవాలి అనుకున్న నా కలను ఈరోజు నా కూతరు నెరవేర్చింది. ఇందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నేను ఆంధ్ర యూనివర్సిటీలో చదవవాలి అనుకున్నా... కానీ నా ఆర్థిక స్తోమత కారణంగా ఎవరిని చదవలేకపోయాను. అయితే నా కూతురి రూపంలో ఇప్పుడు అది సాధ్యమయ్యింది. మా కుటుంబంలో యూనివ్సిటీలోని చదవబోతున్న తొలి వ్యక్తిగా నా కూతురు. ఇందుకు కుటుంబం అంతా ఆనందపడుతోంది.

## వీసీ సార్ మాటలు భరోసా పెంచాయి


ద్వియేది, విద్యార్థి తండ్రి

నేను బీహార్ రాష్ట్రం నుండి వచ్చాను. ఆంధ్ర యూనివర్సిటీలో చదువుకోవాలనే నా చిన్నప్పుటి కలను నా కుమారుడు ఆర్యన్ నెరవేర్చాడు. సమావేశం సందర్భంగా వీసీ గారి ఉపన్యాసం ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది. ఆయన మాటలు విన్న తర్వాత నేను నా కొడుక్కి మంచి భవిష్యత్ ఉంటుందనే భరోసా లభించింది. మొదటి లో నా కొడుకు ఎలా ఉంటాడనే భయం ఉండేది. ఇప్పుడు చాలా ధైర్యంగా మా ఇంటికి వెలుతున్నాను.

## ఈ వారం డాక్టరేట్లు

### తెలుగులో పద్మకుమారికి ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి నక్కెల్ల వెంకట పద్మకుమారికి డాక్టరేట్ లభించింది. తెలుగు విభాగం ద్వారా "అడిగోపుల వెంకటరత్నం రచనలు పరిశీలన" అనే అంశం పై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఆచార్య జర్రా అప్పారావు పర్యవేక్షణలో ఆమె పరిశోధనలు జరిగాయి. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా పద్మకుమారి వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు పద్మకుమారికి అభినందనలు తెలియజేశారు.

### కామర్స్‌లో దీపికకుఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి దీపిక ఉయ్యూరుకి డాక్టరేట్ లభించింది. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ద్వారా 'ఇంపాక్ట్ ఆఫ్ ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ ఆన్ ఇండియన్ ఎకానమీ : యాన్ ఎనాలసిస్' అనే అంశం పై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఆచార్య శారదా దేవి పర్యవేక్షణలో ఆమె పరిశోధనలు జరిగాయి. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా దీపిక వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు దీపికకు అభినందనలు తెలియజేశారు.

## రక్తదానానికి యువత ముందుకు రావాలి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని ఏయూ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద అన్నారు. ఈ మేరకు ఏపీ రాష్ట్ర బాలల రెడ్డి పిలుపునిచ్చారు. అక్టోబరు 8న గాజువాక హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, కాకతీయ కూడలిలో టీమ్ ఢిల్లీ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ గోడ పత్రికను వీసీ నిర్వాహకులు అనిల్ కుమార్, మహేశ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. దీంతో పాటు ఏయూ ఫార్మసీ కళాశాలలో నవంబరు ఒకటో తేదీ నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ సదస్సుకు సంబందించిన గోడపత్రికను ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఇటీవల ఆవిష్కరించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వై. రాజేంద్ర ప్రసాద్, సదస్సు కన్వీనర్ ఎం. మురళీ కృష్ణకుమార్, కో-కన్వీనర్ ఎ.కృష్ణమంజరి పవార్, ఈశ్వర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో
# అన్నసమారాధన



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పూజల్లో భాగంగా ఇటీవల అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పాల్గొని విద్యార్థులకు, ఉద్యోగులకు ఆహార పదార్థాలను వడ్డించారు. ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాలలో భాగంగా సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహమ్మద్ ఖాన్, ఉద్యోగుల సంఘం నాయకులు డాక్టర్ జి. రవికుమార్ పలువురు ఆచార్యులు, అధికారులుతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచం యువత ఆలోచనల కోసం వేచిచూస్తోంది

## భవిష్యత్ సమస్యలకు యువతే పరిష్కారం చూపాలి.. వీసీ




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ప్రపంచమంతా యువత నుంచి వచ్చే నూతన ఆలోచనల కోసం అన్వేషిస్తోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఇటీవల ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన హ్యాకథాన్ 2023ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్ సమస్యలకు యువతే పరిష్కారాలను చూపాలని సూచించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా హ్యాకథాన్‌లకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. నేడు కోడింగ్‌లో విధానంలో ఏఐ ప్రభావం పెరిగిపోతోందన్నారు. నేడు 40 శాతానికిపైగా కోడింగ్‌ని ఏఐ చేయడం జరుగుతోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులలో ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను పెంపొందించే సమయంలో నూతన విధానాలతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఏయూలో నూతనంగా 'ఏయూ కోడియం'ని ప్రారంభిస్తామని వేదిక నుంచి ప్రకటించారు. హ్యాకథాన్‌లో పాల్గొనే విద్యార్థులకు మార్గనిర్దేశం అందించే విధంగా ఇది పనిచేస్తుందన్నారు. దీనిలో వర్సిటీ ఆచార్యులను సమన్వయకర్తగా నియమిస్తామని, అదే విధంగా పరిశ్రమల నిపుణులు సలహాదారులుగా ఉంటూ మార్గనిర్దేశం చేస్తారన్నారు. దీనిని పూర్తిస్థాయిలో విద్యార్థులే నిర్వహిస్తారని ప్రకటించారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ వైవిధ్య ఆలోచనలతో పనిచేయడానికి ఇటువంటి కార్యక్రమాలు వేదికగా నిలుస్తాయన్నారు. సృజనాత్మకంగా పనిచేస్తూ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను అన్వేషించాలన్నారు. పోటీలలో పాల్గొంటున్న 36 టీంలు, కేంద్ర ప్రభుత్వం అందించిన సమస్యలకు పరిష్కారాలు చూపాలన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వెంకటరావు, ఐటి విభాగాధిపతి ఆచార్య కె.నాగేశ్వరరావు, ఆచార్య కె.రాంజీ, డాక్టర్ శ్రీనివాస రావు తదిరతులు ప్రసంగించారు.




# వైద్య వ్యవస్థలో ఫార్మశిస్టులు కీలకం

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** వైద్య వ్యవస్థలో ఫార్మశిస్టులు పాత్ర కీలకమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. వరల్డ్ పార్మశీ డే ని పురస్కరించుకుని ఏయూ ఫార్మశీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. బీచ్‌రోడ్డులోని ఆర్.కెబీచ్ నుంచి వైఎంసిఏ కూడలి వరకు ఏయూ ఫార్మశీ విద్యార్థులు, ఆచార్యులు ప్లకార్డులు పట్టుకుని సమాజంలో ఫార్మశిస్టుల ఆవశ్యకతను, వారి సేవలను తెలియజేస్తూ ఈ ర్యాలీని నిర్వహించారు. నేటి సమాజంలో ఫార్మశిస్టుల సేవలు, బాధ్యతలు పెరుగుతున్నాయని సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ అన్నారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయన్నారు. వాటిని అందిపుచ్చుకునే దిశగా ఏయూ పార్మశీ విద్యార్థులు కృషిచేయాలన్నారు. ప్రయోగాల ద్వారా నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, కళాశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ఆద్వర్యంలో ఆయుష్మాన్ హార్ట్ సెంటర్ సహకారంతో నిర్వహించిన ఉచిత గుండె పరీక్షల వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఏయూ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పెద్దసంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ గరికపాటి మహేష్ ఆధ్వర్యంలో నిపుణులైన వైద్య సిబ్బంది ఏయూ ఉద్యోగులకు రక్తపరీక్షలు, ఈసిజి, ఎకో, బిపి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స విధానాలు, సూచనలు అందించారు. కార్యక్రమాన్ని అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ సమన్వయం చేశారు.

## జీ20 సదస్సులో పాల్గొన్న
# ఏయూ విద్యార్థులు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరుగుతున్న జి 20 యూనివర్సిటీ కనెక్ట్ ఫినాలే కార్యక్రమంలో ఏయూ నుంచి 22 మంది విద్యార్థులతో కూడిన బృందం పాల్గొంది. ప్రగతి మైదాన్‌లో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో వీరంతా భాగస్వాములయ్యారు. ఏయూ రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.వీర్రాజు ఈ బృందానికి నేతృత్వం వహించారు. ఏయూ నుంచి జీ20 ఫినాలే కార్యక్రమానికి పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు.

## రంగస్థల విభాగ
# విద్యార్థినికి అభినందన




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం రంగస్థల విభాగం విద్యార్థిని ఎం.సాయి ప్రియను ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. నాటకం, నృత్యం, వ్యాఖ్యానం, ఆహార్యం తదితర రంగాలలో సాయిప్రియ చూపుతున్న ప్రతిభకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. ఈ సందర్భంగా వీసీ తన కార్యాలయంలో సాయిప్రియను అభినందించి, సత్కరించారు. ఇలాంటి మరిన్ని రికార్డులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సి భూషణరావు, రఘురాం, సత్యనారాయణ, ఆచార్య నరసింహారావు, దుర్గారావు, అర్హతుల్లా, సూర్యకళ, కులు డాక్టర్ ఎం.భాస్కరరావు, డాక్టర్ ఎం. అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సీఆర్ రావు దేశానికే గర్వకారణం






**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** భారత దేశం గర్వించే వ్యక్తిగా ఆచార్య సి.ఆర్ రావు ఎదిగారని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ స్టాటస్టిక్స్ విభాగంలో నిర్వహించిన డాక్టర్ సి.ఆర్ రావు ఎండోమెంట్ లెక్చర్‌ను ఆమె ప్రారంభించారు. ముందుగా ఆచార్య సి.ఆర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా ఆయన వర్సిటీ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని యువత ఉన్నతంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి తదితరులు ప్రసంగించారు. డాక్టర్ సి.ఆర్ రావు వద్ద విద్యనభ్యసించిన కాలిఫోర్నియా యూనివర్సిటీ ఆచార్యులు జె.శ్రీనివాస రావు 'ఫైనాన్షియల్ ప్రెడిక్షన్స్–డు న్యూస్ అండ్ ఎమోషన్స్ మేటర్ ' అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం ఆచార్య జె.శ్రీనివాసరావు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాలయంలో భేటీ అయ్యారు. వర్సిటీ తరపున ఆచార్య శ్రీనివాస రావును సత్కరించారు. ఏయూతో అనుబంధం కొనసాగించాలని, మరింత బలోపేతం చేయాలని వీసీ ప్రసాద రెడ్డి కోరారు. ఏయూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లోతైన అధ్యాయనమే తత్త్వశాస్త్రానికి మూలం



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ కళాపరిషత్, ఫిలాసఫీ రెలిజీయస్ స్టడీస్ ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ ఆచార్య కె.సచ్చిదానందమూర్తి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడంలో ముందుగా ఆచార్య కె సచ్చదానంద మూర్తి విగ్రహానికి రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహా రావు, ఆచార్యులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పిలాసఫీ రెలిజీయస్ స్టడీస్ శాఖాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆదర్శాల అధ్యయనమే తత్త్వశాస్త్రమని, భారతదేశ తత్త్వదర్శనాన్ని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప దార్శనికుడు సచ్చిదానంద మూర్తి అని కొనియాడారు. వేదాంత సాహిత్యాన్ని, తత్త్వ విజ్ఞానాన్ని ఔపోసన పట్టిన సచ్చదానందమూర్తి ప్రతి అంశాన్ని విమర్శనాత్మక,పరిశోధనాత్మక దృష్టి తో భారతీయ తాత్త్విక చింతనను నలుదిశలా విస్తరించారన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు మాట్లాడుతూ సచ్చిదానందమూర్తి బహుభాషల నేర్చుకొని ఆయా భాషలలోని తత్త్వగ్రంథాలను చదివి వాటిపై సాధికారికమైన పట్టు సాధించారని తెలియజేశారు. పిలాసఫీ రిలీజియస్ స్టడీస్ విభాగం ఇప్పటివరకు నలుగురు ఆచార్యులు వైస్ చాన్సలర్‌గా నియమించబడ్డారంటే ఈ విభాగం యొక్క సామర్థ్యత ఏ పాటిదో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య పి జార్జి విక్టర్ ,సీనియర్ ఆచార్యులు యం. వి.కృష్ణయ్య, ఐసిపిఆర్ సీనియర్ ఫెలో ఆచార్య కె.రమీరజిని, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా బూసి వెంకటస్వామి, యోగాచార్యులు ఆచార్య కె రమేష్ బాబు, పరిశోధకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆలోచనలతో..అద్భుత ఆవిష్కరణలు చేయండి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** యువ విద్యార్థులు వినూత్న ఆలోచనలు ఆవిష్కరించేందుకు ఏయూ భాగస్వామ్యంతో జరుగుతున్న టెక్‌లీగ్ అద్భుత వేదికని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. టెక్ టీమ్ సొల్యూషన్, ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆ-హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెక్ లీగ్ -2023లో భాగంగా ఆదివారం ఏయూలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ లీగ్‌లో భాగస్వాములుగా నిలిచిన యువ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దాలన్నారు. ర్యాంకులు, మార్కుల పేరుతో విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను మరుగుపెట్టొద్దన్నారు. కొన్ని విద్యాసంస్థలు ర్యాంకులు, మార్కులు దిశగా చేసే ప్రకటలకు, ప్రలోభాలకు ఆకర్షితులు కావద్దని సూచించారు. విద్యార్థులు ప్రపంచ గతిని మార్చే అద్భుత ఆవిష్కరణలు చేయాలన్నారు. ఈ తరం విద్యార్థులకు ఆవిష్కరణలు దిశగా ముందడుగు వేసేందుకు అవరమైన అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక సహకారాన్ని అందిపుచ్చుకొని ఆవిష్కరణలే లక్ష్యంగా ముందడుగు వేయాలన్నారు. ప్రస్తుత విద్యార్థులంతా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలనే కాంక్షతో వినూత్న ఆలోచనలు చేయాలన్నారు. ఏయూ ఆ-హబ్ సీఈఓ డాక్టర్ రవి ఈశ్వరపు మాట్లాడుతూ ఈ టెక్‌లీగ్ పోటీలకు 160 టీమ్‌ల ద్వారా వందల మంది పాఠశాల స్థాయి విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. విద్యార్థుల్లో పరిశోధన, ఆవిష్కరణల్లో సామర్థ్యం పెంచడమే ఈ టెక్‌లీగ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్, టెక్ టీమ్ సొల్యూషన్స్ సీఈఓ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ సముదాయం ప్రారంభం



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నాడు- నేడు పనుల్లో భాగంగా ఆధునీకరించిన శ్రీకృష్ణదేవ రాయ వసతి గృహం (ఎస్‌కేడీ హాస్టల్) ను వైఎస్సార్‌సీపీ రీజినల్ కో- ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి ప్రారంభించారు. నాడు-నేడు పనుల్లో భాగంగా ఈ హాస్టల్లో 240 గదులను ఆధునికీకరించినట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. మంచినీటి సౌకర్యం, విద్యుత్, టాయిలెట్స్ సౌకర్యాలను ఆధునికంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం అనంతరం సుబ్బారెడ్డి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఐతం) విద్యార్థులు రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ వాహనాన్ని ప్రారంభించారు. ఐతం విద్యార్థులు రూపొందించిన ఈ విద్యుత్ వాహనాన్ని ఆ కళాశాల యాజమాన్యం ఏయూకు అందజేసింది. వివిధ అవసరాల నిమిత్తం వర్సిటీని సందర్శించే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం దీన్ని ఉపయోగించనున్నారు. పర్యావరణ హితమైన ఇలాంటి వాహనాలను మరిన్ని అందుబాటులోకి తేవాలని వైవీ సుబ్బారెడ్డి ఈ సందర్భంగా అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అమర్‌నాథ్, మ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య షారోన్ రాజు, ఆచార్య సురేష్ బాబు పాల్గొన్నారు.



# సంగీత అనుబంధ రంగాల్లో మంచి ఉపాధి





**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆడియో, వీడియో సంబంధిత కోర్సులు అందిస్తూ ఆంధ్ర విశ్వ విద్యాలయం తన ప్రత్యేకతను నిలుపుకుంటోందని ప్రముఖ సంగీత దర్శకుడు సౌండ్ సన్నీ ఎం.ఆర్ అన్నారు. ఇటీవల ఏయూలోని సెయింట్ లూక్స్ ఆడియో ఇంజినీరింగ్ మ్యూజిక్ ప్రొడక్షన్ కేంద్రం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆడియో ల్యాబ్, వీడియో ఎడిటింగ్ స్టూడియో, కంప్యూటర్ ల్యాబ్‌ను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సన్నీ మాట్లాడుతూ సంగీతానికి సంబంధించిన అనుబంధ రంగాలు ఎంత గానో అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. ఈ రంగంలో రాణించాలనుకునే యువతకు ఆంధ్ర విశ్వవిద్యాలయం-సెయింట్ లూక్స్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అధునాతన రికార్డింగ్ స్టూడియో, ల్యాబ్‌లో అందించే శిక్షణ ఎంతో ఉపయోగంగా నిలుస్తుందన్నారు. మీడియా, చలనచిత్ర రంగాలు ఎంతగానో అభివృద్ధి చెందడంతో యువతకు ఉపాధి అవకాశా లు విస్తృతమవుతున్నాయని చెప్పారు. ఏయూ రిజి స్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్ రెడ్డి కోరుకున్న విధంగా ప్రతి విద్యార్థికి పూర్తి స్వేచ్ఛ అందిస్తూ నచ్చిన రంగంలో రాణించే విధంగా ఏయూ పనిచేస్తుందని చెప్పారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, ఆడియో లేబొరేటరీ, వీడియో ఎడిటింగ్ స్టూడియోలు పూర్తిస్థాయిలో విద్యార్థు లకు ఉపరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు, ఏయూ సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్, మ్యూజిక్ ప్రొడక్షన్ కేంద్ర నిర్వాహకులు ఆశీర్వాద్, అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ ప్రవేశాల సంచాలకులు డి.ఎ.నాయుడు ఆచార్య జి. శోభ శ్రీ , ఏయూ సంగీత విభాగాధిపతి ఆచార్య ఎ.అనురాధ, ఆచార్య సరస్వతి పాల్గొన్నారు.

# ఏయూ లుక్స్ డిజిటల్ స్టూడియో ప్రారంభం



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం అందుబా టులోకి తెచ్చిన ఏయూ లుక్స్ డిజిటల్ స్టూడియో సేవలు శనివారం మొదలయ్యాయి. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డితో కలిసి వీడీఎం ఇండియా ఇన్ ది మూవ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అజిత్ కుమార్ స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పోకడ లను అందిపుచ్చుకుంటూ ఆంధ్రా యూనివర్సిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. వర్సిటీ ఏయూ లుక్స్ వారపత్రికతోపాటు డిజిటల్ ఛానల్ను అందుబాటులోకి తేవడాన్ని అభినందిం చారు. వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఏయూ సమాచారంతోపాటు వర్సిటీని సందర్శించిన ప్రముఖుల అభిప్రాయాలను వీడియో, ఆడియోలు ద్వారా ఎప్పటికప్పుడు డిజిటల్ ఛానల్లో అందు బాటులో ఉంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య సమతా, ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య శ్రీనివాసరావు, ఆచార్య శశిభూషణరావు, ఆచార్య నరసింహారావు, ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య శోభశ్రీ, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య భట్టి తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువాకు ఏయూ నివాళి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ కళా పరిషత్, తెలుగు విభాగం నవయుగ చక్రవర్తి, పద్మ భూషణ్ గుర్రం జాషువా 128 వ జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించింది. ముందుగా అతిథు లు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఇగ్నో ప్రాంతీయ కేంద్రం (విశాఖపట్నం) డైరెక్టర్ డా.జి.ధర్మారావు హాజరయ్యారు. ఆయన ప్రసంగిస్తూ ప్రతి కవికి,రచయితకి ఒక ప్రాసంగికత ఉంటుందని దానిని ఒడిసిపట్టి ఆధునిక సమాజానికి అన్వయించగలిగితే ఆ కవి రచనలు సర్వకాలాలలో సార్వజనీనమై ప్రజల హృదయాలలో నిలిచి ఉంటాయన్నారు. జాషువా రచనల్లో అటువంటి ప్రాసంగికత అడుగడుగున కన్పిస్తుందన్నారు. జాషువా జీవితం అవమానాలు పేదరికంతో గడిచిందని అయితే జాషువా వాటి గురించి బాధపడుతూ కూర్చోకుండా సోపానాలు గా మలుచుకుంటూ సాహిత్యసౌధాన్ని నిర్మించు కున్న సరస్వతీ పుత్రుడన్నారు. నను వరించిన శారద లేచిపోవునే అనటం లోనే అతని ఆత్మాభి మానం అర్థమవు తుందన్నారు. సాహిత్యంలో జాషువాది విలక్షణమైన స్వరమని తెలుగు సాహిత్యం ఒక వైపు సంప్రదాయ కవిత్వంతో, మరొక వైపు భావకవిత్వం తో, ఇంకొక వైపు అభ్యుదయ కవిత్వంతో ప్రయాణిస్తుంటే జాషువా వాటి వైపు ప్రయాణం చేయక తనదైన విలక్షణ శైలితో పద్యాన్ని ఆలంభన చేసుకొని వస్తువులో, భాషలో, ప్రక్రియలో నూతనత్వాన్ని వెల్లడిస్తూ సమాజ మార్పుకోసం ప్రయత్నించిన వ్యక్తని, సనాతన భావజాలంలో లోసుగుల్ని తూర్పారభడుతూ ప్రక్కవారిని అక్కున చేర్చు కోవలసిన ఆవశ్యకత ను వివరిస్తూ రచనలు చేసారన్నారు. హిందూ, క్రైస్తవ, మహమ్మదీయ మతాలు ఎమైతేనేమి అన్ని మతాలు మనిషి జీవితాన్ని సంస్కరించేందుకు తోడ్పడాలే గాని మనిషిమీద తోటి మనిషి పెత్తనం చేసేందుకు కాదనేది జాషువా సిద్ధాంతమని ఆ విషయాన్నే జాషువా ప్రతి రచనలో స్పష్టంగా కుండబద్దలు కొట్టినట్లు తెలియజేసారన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన డా.బుల్లయ్య కళాశాల విశ్రాంతా ఆచార్య లు డా.మరడాన సుబ్బారావు మాట్లాడుతూ జాషువా కవిత్వంలో శబ్దమాధుర్యం, తెలుగు పదాల పోహళింపు, లలితమైన అలంకారికశైలి, వ్యంగ్య వైభవం, ప్రకృతి కళారాధన,తెలుగు భాషా మాధుర్యం వంటి ఎన్నో అంశాలు నిగూడమై పఠకుల హృదయాహ్లాదాన్ని కరిగిస్తాయన్నారు. సీనియర్ ఆచార్యులు వెలమల సిమ్మన్న మాట్లాడుతూ కవి హృదయాన్ని చీల్చుకొని ప్రవహించే భావధార ఖండకావ్యమని ఆ ఖండకావ్య ప్రక్రియలో అసమాన పాండిత్యాన్ని వెల్లడించిన జాషువా మనిషిలోని దేవుడ్ని ఎవరు దర్శించగలరో వారే మానవతావాదని పేర్కొన్నారు. పలువురు విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఎస్ స్వామినాథన్ మరణం దేశానికి తీరనిలోటు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మ విభూషణ్ డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మరణం దేశానికి తీరని లోటని ఏయూ ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య పల్లారావు అన్నారు. ఇటీవల ఆయన మరణించిన సందర్భాన్ని పురష్కరించుకొని ఎకనామిక్స్ విభాగంలో స్వామినాథన్ చిత్ర పటానికి ఆచార్యులు, విద్యార్థులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆచార్య పుల్లారావు మాట్లాడుతూ డాక్టర్ స్వామి నాథన్ వ్యవసాయరంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశాన్ని ఆహార ఉత్పత్తుల భాండాగారం గా మార్చారన్నారు. ఆయన చేసిన విప్లవాత్మక మార్పుల కృషి ఫలితంగానే దేశం ఆహార కొరతను అధిగమించగలిగిందన్నారు. ఆహార ఉత్పత్తుల సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ప్రపంచ దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి చేరామన్నారు. ప్రధానంగా 60 దశకంలో దేశానికి ఆహార కొరత నుంచి విముక్తిని కలిగించిన ఘనత స్వామినాథన్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగరాజు, డాక్టర్ ఆశాలత, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సంగీత విభాగ ఆచార్యురాలిగా సేవలందిస్తున్న ఆచార్య కె.సరస్వతి విద్యార్థి ఇటీవల ముంబై లో జరిగిన కార్యక్రమంలో ఎం.ఎస్.సుబ్బలక్ష్మి పురస్కారాన్ని అందుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రీ షణ్ముఖనంద సంస్థ భారతరత్న డాక్టర్ ఎం.ఎస్.సుబ్బలక్ష్మి సంగీత ప్రాచార్య అవార్డులను ప్రధానం చేస్తుంది. రెండు దశాబ్దాలుగా ఈ అవార్డులను ఈ సంస్థ అందిస్తుండగా 2023 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆచార్య సరస్వతీ విద్యార్థి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రెండు దశాబ్దాలుగా ఈ పురస్కారాలను ఇస్తున్న ఈ సంస్థ నుంచి తొలిసారిగా ఈ పురస్కారాన్ని అందుకుంటున్న తెలుగువ్యక్తి మన సరస్వతీ విద్యార్థి కావడం మనకు గర్వకారణం. ఇటీవల ముంబైలోని శ్రీ షణ్ముఖనంద చంద్రశేఖర సరస్వతి ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో పద్మ విభుషణ్ డాక్టర్ ఆర్ చిదంబరం పద్మ విభూషణ్ ప్రొఫెసర్ మన్మోహన్ శర్మల చేతులమీదుగా 2023 సంవత్సరానికి డాక్టర్ ఎంఎస్ సుబ్బలక్ష్మి సంగీత ప్రాచార్య అవార్డును ఆచార్య సరస్వతీ విద్యార్థి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య సరస్వతీ విద్యార్థి జీవిత విశేషాలను తెలుసుకుందాం.



# జాతీయ స్థాయిలో మెరిసిన ఏయూ సంగీత సరస్వతి



## డాక్టర్ ఎం.ఎస్.సుబ్బలక్ష్మి అవార్డు అందుకున్న ఏయూ ఆచార్యని సరస్వతి విద్యార్థి
## అభినందించిన ఏయూ ఉన్నతాధికారులు
## విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో గుర్తింపు



### పరిపాలనా దక్షత...

ప్రస్తుతం ఆచార్య సరస్వతి విద్యార్థి ఏయు సంగీత విభాగానికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ గా, ఫైన్ఆర్ట్స్ కళాశాలకు ఫ్యాకల్టీ చైర్మన్ గా, ఆంధ్ర విశ్వవిద్యాలయం అకడమిక్ సెనేట్ సభ్యురాలిగా సేవలందిస్తున్నారు. గతంలో ఈమె సంగీత, నృత్య విభాగానికి విభాగాధిపతిగా కూడా సేవలు అందించారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల ఎంపిక చేసే నియామక కమిటీలలో సభ్యురాలిగా ఈమె సేవలు అందించారు. ఈమె పర్యవేక్షణలో పలువురు పరిశోధనలు జరిపి డాక్టరేట్లను అందుకున్నారు. తన పరిశోధనా పత్రాలను జర్నల్ ఆఫ్ ద మ్యూజిక్ అకాడమీ మద్రాస్ లో ప్రచురించడం జరిగింది.

ఆచార్య సరస్వతి విద్యార్థి సంగీతంలో ఎం.ఏ, పీహెచ్డీని పూర్తి చేసి కర్ణాటక సంగీతంలో ఆకాశవాణి దూరదర్శన్ లలో టాప్ గ్రేడ్ ఆర్టిస్టుగా ఉన్నారు. నాలుగు దశాబ్దాలుగా తన గాత్ర సంగీతంతో జాతీయస్థాయిలో ఎన్నో కచేరీలను ఆమె ఇవ్వడం జరిగింది. ఆచార్య సరస్వతి విద్యార్థి స్వయంగా ఎన్నో సంకీర్తనలు, కృతులు, వర్ణాలు తయారుచేసిన వాగ్గేయకారిణి. ఆచార్య సరస్వతీ విద్యార్థి ప్రముఖ సంగీత కారులు ఐవిఎల్ శాస్త్రి శ్రీమతి సీతారామాంజనేయమ్మ ల సంతానం. సంగీత జనకులం పేరుతో ఐపిఎల్ శాస్త్రి సంగీత పాఠశాలను ప్రారంభించి ఎందరో సంగీత కారులను తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి. తండ్రి నుంచి సంగీతాన్ని వారసత్వంగా అందుకున్న ఈమె తరువాత కాలంలో సంగీత కళాసాగర ఇవటూరి విజయేశ్వరరావు వద్ద కొద్దికాలం, తరువాత సంగీత కళానిధి డాక్టర్ నేదునూరి కృష్ణమూర్తి గారి వద్ద రెండు దశాబ్దాలపాటు డాక్టర్ సరస్వతి విద్యార్థి కర్ణాటక సంగీతాన్ని అభ్యసించారు.

### గానామృతం...

ఆచార్య సరస్వతి విద్యార్థి వర్ణం వర్ణామృతం పేరుతో తన కుమార్తెతో సంయుక్తంగా ఆలపించిన సంగీతం కార్యక్రమాన్ని సీడీ రూపంలో తీసుకు వచ్చారు. అనంతరం కరుణామృతం, నాదామృతం, అన్నమయ్య సంగీత సౌరభం పేరుతో పలు సీడిలను ఆమె రూపొందించారు. ఆచార్య సరస్వతీ విద్యార్థి పలు పుస్తకాలను కూడా రచించడం విశేషం. నాలుగు దశాబ్దాలుగా సంగీత ప్రపంచానికి ఆమె అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ముంబైకి చెందిన శ్రీ షణ్ముఖనంద సభ వారు 2023 సంవత్సరానికి భారతరత్న డాక్టర్ ఎం.ఎస్. సుబ్బలక్ష్మి సంగీత ప్రాచార్య అవార్డుతో ఆచార్య సరస్వతీ విద్యార్థిని సత్కరించారు. ఈ పురస్కారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసే విధంగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు.



### సంగీత దిగ్గజాల అడుగుజాడల్లో...

సర్వస్వతీ విద్యార్థి తన పీహెచ్డీ పరిశోధనలో భాగంగా డాక్టర్ శ్రీపాద పినాకపాణి సంగీతంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు. కొంతకాలం పినాకపాణి గారి వద్ద సంగీతాన్ని అభ్యసించారు. చిన్న వయసులో సంగీత కారినిగా విశాఖ మ్యూజిక్ అకాడమీ నుంచి 1984లో బంగారు పతకాన్ని అందుకున్నారు. అనంతరం 1992లో పంచనాధ పల్లవి నుంచి బంగారు పతకాన్ని, ఆకాశవాణి నుంచి 1984లో జాతీయ పురస్కారాన్ని అందుకుని డిడి నేషనల్, డిడి సప్తగిరి, ఎస్వీబీసీ, అమృత, భక్తి టీవీ వంటి అనేక దృశ్య మాధ్యమాలలో ఆమె సంగీత కచేరీలు అందించారు. భారతదేశంలో, విదేశాలలో వందలాది సంగీత కచేరీలను ఆమె అందించడం గర్వకారణం. ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రీయ పురస్కారాన్ని, ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కారాన్ని ఈమె అందుకున్నారు. అనేక సంగీత సభలు ఈమెను సత్కరించి విభిన్న బిరుదులను ప్రధానం చేశాయి.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422